# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

**ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.**



*నిన్నటి 'విద్య' తరువాయి...*

- రెండు రోజుల పాటు నిర్వహించిన 'బెంగాల్ గ్లోబల్ సమ్మిట్' 5వ ఎడిషన్ ఎక్కడ జరిగింది? *– రాజార్హాట్, కోల్‌కతా*
- బ్యాంక్‌లు తమ ఖాతాదారుల అనధికార ఉపసంహరణలకు బాధ్యత వహించమని చెప్పకూడదని ఏ హైకోర్టు తీర్పు వెలువరించింది? *– కేరళ హైకోర్టు*
- ఏ రాష్ట్రంలో 'వింజింజమ్ ఇంటర్నేషనల్ మల్టీపర్పస్ డీప్‌వాటర్ సీపోర్టు'ను నిర్మిస్తున్నారు? *– కేరళ*
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ఎక్కడ శంకుస్థాపన చేశారు? *– హొల్లోంగి*
- భారత జౌళి మంత్రిత్వ శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు న్యూఢిల్లీలో నిర్వహించిన 'సర్జింగ్ సిల్క్' మెగా ఈవెంట్‌లో ప్రారంభించిన మొబైల్ యాప్ పేరు? *– ఈ–కుకూన్*
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలకు 2019 ఫిబ్రవరి 10న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడ శంకుస్థాపన చేశారు? *– హుబ్లీ, కర్ణాటక*
- ఏ భాష పరిరక్షణ, ప్రోత్సాహం కోసం 2018లో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక కమిటీని నియమించింది? *– మైథిలీ*
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ వైరాలజీ (ఐఏవీ) ఎక్కడ ఉంది? *– తిరువనంతపురం, కేరళ*
- ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ తొలి ఆక్వా మెగా ఫుడ్ పార్కు (గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్కు)ను ఎక్కడ జాతికి అంకితం చేశారు? *– ఆంధ్రప్రదేశ్*
- మేఘాలయలో నిర్వహించనున్న 2022 జాతీయ క్రీడల మస్కట్‌గా పేర్కొన్న జంతువు? *– క్లౌడెడ్ లెపార్డ్*
- ఫిన్లాండ్‌తో ఏ రంగంలో ఒప్పందం కుదుర్చుకోడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది? *– బయోటెక్నాలజీ*
- అసోంలోని గువాహటిలో జరిగిన రెండో ఆసియాన్–ఇండియా యూత్ సమ్మిట్ నేపథ్యం? *– కనెక్టివిటీ– పాత్ వే టు షేర్డ్ ప్రాస్పరిటీ*
- 190 మిలియన్ డాలర్ల విలువ చేసే 2 అడ్వాన్స్‌డ్ మిసైల్స్‌ను భారత్‌కు విక్రయించడానికి ఒప్పుకున్న దేశం? *– అమెరికా*
- 2020లో వలస జాతుల సంరక్షణ (సీఎమ్‌ఎస్) పై యూఎన్ కన్వెన్షన్ 13వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(సీవోపీ)కు ఆతిథ్యమివ్వనున్న నగరం ఏది? *– గాంధీనగర్*
- హిందీని తమ న్యాయస్థానాల్లో మూడో అధికారిక భాషగా చేర్చిన దేశం? *– యూఏఈ*
- 61వ వార్షిక గ్రామీ అవార్డుల వేడుక ఎక్కడ జరిగింది? *– లాస్ ఏంజిల్స్, అమెరికా*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్ 6వ బై–మంత్లీ పాలసీ స్టేట్‌మెంట్ ప్రకారం పాలసీ రేట్లు ఎన్ని బేసిస్ పాయింట్లు తగ్గాయి? *– 0.25*
- ఎల్‌పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రెండో అతిపెద్ద దిగుమతిదారుగా ఆవిర్భవించిన దేశం? *– భారత్*
- ఏ బాండ్ల వినియోగంతో ఆసియా అభివృద్ధి బ్యాంక్(ఏడీబీ) చరిత్రలో తొలిసారిగా అంతర్జాతీయ మార్కెట్‌లో 100 మిలియన్ డాలర్లను ఆర్జించింది? *– పేసో– లింక్డ్ బాండ్లు*
- 'ఇన్నోవేషన్ ఇన్ డేటా సైన్స్'లో ఏజిస్ గ్రాహం బెల్ అవార్డు– 2018ను దక్కించుకున్న సంస్థ? *– ఎస్ బ్యాంక్*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకారం విదేశీ మారక నిల్వలు ఎన్ని బిలియన్ల డాలర్లు పెరిగాయి? *– 2.063 బిలియన్ అమెరికా డాలర్లు*
- 'హురున్ ఇండియా ఫిలాంత్రోపి జాబితా'లో 2018 లో 437 కోట్ల రూపాయలు దానం చేసిన వ్యక్తి ఎవరు? *– ముకేశ్ అంబానీ*
- ఒడిశాలోని బాలాసోర్‌లో పరీక్షించిన హెలికాప్టర్ లాంచ్‌డ్ యాంటీ ట్యాంక్ మిసైల్ పేరు? *– హెలీనా*
- థాయ్‌లాండ్ జాతీయ నీటి జంతువుగా పేర్కొన్న జంతువు పేరు? *– సియామీస్ ఫైటింగ్ ఫిష్*
- కేరళలో 88 ఏళ్ల వయసులో మరణించిన భారతదేశపు అతి వృద్ధ బందీ ఏనుగు పేరు? *– దాక్షాయణి*
- అంతరించిపోతున్న ఏ జాతి సంరక్షణ కోసం కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖతో కలిసి గుజరాత్ ప్రభుత్వం మూడేళ్ల సంరక్షణా పథకాన్ని ప్రారంభించింది? *– ఆసియా సింహం*
- దేశీయంగా అభివృద్ధిపరచిన రెండో 'సాలిడ్ ఫ్యూయెల్ డక్టెడ్ రామ్జెట్(ఎస్ఎఫ్‌డీఆర్) ప్రొపల్షన్ బేస్‌డ్ మిసైల్ సిస్టమ్‌ను ఎక్కడ పరీక్షించారు? *– ఐటీఆర్, చాందీపూర్, ఒడిశా*
- మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు? *– శైలేష్*
- కాగ్నిజెంట్ సీఈఓగా ఎవరు నియమితులయ్యారు? *– బ్రెయిన్ హమ్‌ఫ్రైస్*
- ఇథియోపియా సదస్సు సందర్భంగా నియమితులైన ఆఫ్రికా సమాఖ్య ఛైర్మన్ ఎవరు? *– అబ్దెల్ ఫతాహ్ ఎల్‌సీసీ*
- రంజీ ట్రోఫీ 85వ సీజన్‌లో సౌరాష్ట్రపై విజయంతో వరుసగా రెండో టైటిల్‌ను సొంతం చేసుకున్న జట్టు? *– విదర్భ*
- ఫీఫా(ఎఫ్ఐఎఫ్ఏ) ర్యాంకుల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు? *– బెల్జియం*
- 2019 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు అసిస్టెంట్ కోచ్‌గా ఎవరు నియమితులయ్యారు? *– రికీ పాంటింగ్*
- ఏటీపీ ర్యాంకుల్లో తొలి వందమంది జాబితాలో స్థానం దక్కించుకున్న మూడవ భారత్ టెన్నిస్ క్రీడాకారుడు? *– ప్రజ్నేశ్ గుణేశ్వరన్*
- తొలి ప్రపంచ పప్పుధాన్యాల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహించారు? *– ఫిబ్రవరి 10*
- కెనడియన్ సినిమా, టెలివిజన్–జీవితకాల సాఫల్య పురస్కారాన్ని ఎవరికి ప్రకటించింది? *– దీపా మెహతా*
- మ్యూజికేర్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ 2019 పురస్కారం ఎవరికి లభించింది? *– డాలీ పార్టన్*
- 72వ బాఫ్టా– బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ అవార్డులకు వేదికైన నగరం? *– లండన్, యూకే*
- న్యూ వైరల్ వ్యాక్సిన్ తయారీ యూనిట్ ఏర్పాటును ఆమోదించిన రాష్ట్రం? *– కూనూర్, తమిళనాడు*
- భారత పౌరులను, ముఖ్యంగా మహిళలను తమ ఎన్‌ఆర్ఐ జీవిత భాగస్వాముల దోపిడీ, జవాబుదారీతనం నుంచి కాపాడటానికి కేంద్ర మంత్రివర్గం ప్రవేశపెట్టిన బిల్లు? *– ప్రవాస భారతీయ మహిళల వివాహ నమోదు (ఎన్ఆర్ఐ) బిల్లు 2019*
- 2019–20 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదంతో ముడి జనపనారకు పెరిగిన కనీస మద్దతు ధర(ఎమ్ఎస్‌పీ)? *– క్వింటాల్‌కు రూ. 3950*
- రైతులకు ఏటా పదివేల రూపాయలను అందించేందుకు పీఎం – కిసాన్ పథకంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసంధానం చేసిన పథకం పేరు? *– అన్నదాత సుఖీభవ పథకం*
- పెట్రోటెక్ – 2019ని నిర్వహించిన నగరం? *– గ్రేటర్ నోయిడా*
- భారత ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ శ్రామికులకు ఇటీవల సవరించిన నూతన జాతీయ కనీస వేతనం (ఎన్ఎమ్ డబ్ల్యూ) నెలకు ఎంత? *– నెలకు రూ. 9750*
- అసంఘటిత రంగ కార్మికుల లబ్ధి కోసం కేంద్ర బడ్జెట్–2019లో ప్రకటించిన పెన్షన్ పథకం? *– ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన*
- నెలసరి వేతనం రూ. 15వేల కంటే తక్కువ ఉన్న 18 ఏళ్ల వయసున్న అసంఘటిత రంగ కార్మికులు ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజనలో చేరేందుకు చెల్లించాల్సిన కనీసం మొత్తం ఎంత? *– నెలకు రూ. 55*
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సెమీ హై స్పీడ్ ట్రైన్ 18– 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' ప్రయాణించే మార్గం? *– ఢిల్లీ – వారణాసి*
- గిరిజనుల నాణ్యమైన విద్యాభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన పాఠశాల? *– ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్*
- రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో భారత వైమానిక దళం నిర్వహించిన మెగా ఎక్సర్‌సైజ్ పేరు? *– వాయు శక్తి*
- 4వ వ్యవసాయ నాయకత్వ సదస్సు – 2019ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ ఎక్కడ ప్రారంభించారు? *– హరియాణా*
- మూడు రోజుల పాటు జరిగిన 40వ అంతర్జాతీయ వార్షిక ఎడారి ఉత్సవానికి రాజస్థాన్‌లోని ఏ నగరం ఆతిథ్యం ఇచ్చింది? *– జైసల్మీర్*
- అత్యవసర స్పందన సహకార వ్యవస్థ (ఈఆర్ఎస్ఎస్) కింద మహిళల భద్రత కోసం కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన హెల్ప్‌లైన్ నెంబర్? *– 112*
- సంస్కృతంను రాష్ట్ర రెండో అధికారిక భాషగా చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించింది? *– హిమాచల్‌ప్రదేశ్*
- తొలిసారిగా డీజిల్ నుంచి విద్యుత్‌గా మార్చిన పదివేల హార్స్ పవర్ కలిగిన లోకోమోటివ్ ట్విన్ ఇంజిన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు? *– వారణాసి, ఉత్తరప్రదేశ్*
- ప్రపంచంలోనే మహిళల అతిపెద్ద మత సమ్మేళనం– 'అత్తుకల్ పోంకల్' పండగకు వేదికైన నగరం? *– తిరువనంతపురం, కేరళ*
- కౌంటర్ టెర్రరిజాన్ని ఎదుర్కోవడానికి జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జె.డబ్ల్యూ.జి.)ను ఏర్పాటు చేయడానికి భారత్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది? *– మొరాకో*
- 700 కోట్ల రూపాయలతో 72,400 సిగ్ సావేర్ అస్సాల్ట్ రైఫిళ్లను కొనుగోలు చేయడానికి భారత్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది? *– అమెరికా*
- చమురు శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్(ఈఐఎల్)తో ఒప్పందం కుదుర్చుకున్న దేశం? *– మంగోలియా*
- నీతీ ఆయోగ్ – ఎస్‌సీఐఎస్‌పీ వర్క్‌షాప్ సందర్భంగా ఏ దేశంలో ఇన్వెస్ట్ ఇండియా గ్రిడ్ ప్రారంభమైంది? *– సౌదీ అరేబియా*
- ట్రాన్స్‌నేషనల్ క్రైమ్స్(దేశ సరిహద్దులోని నేరాలు)ను ఎదుర్కోడం, పోలీస్ సహకారాన్ని పెంపొందించుకోవడం కోసం భారత్, ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది? *– దక్షిణ కొరియా*
- వరల్డ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ సోషల్ ఔట్ లుక్ ట్రెండ్స్ 2019 నివేదికను విడుదల చేసిన సంస్థ? *– అంతర్జాతీయ కార్మిక సంస్థ*
- ఇటీవల భారత్ అత్యంత సానుకూల దేశం (మోస్ట్ ఫేవర్డ్ నేషన్) హోదా నుంచి ఏ దేశాన్ని ఉపసంహరించుకుంది? *– పాకిస్తాన్*
- క్రిప్టోకరెన్సీ కలిగిన తొలి అమెరికా బ్యాంక్ ఏది? *– జేపీ మోర్గాన్ ఛేజ్*
- జలియన్‌వాలాబాగ్ మారణకాండపై రచించిన నిషిద్ధ పంజాబీ కవిత 'ఖూనీ వైశాఖీ'ని 99 ఏళ్ల తరువాత ఆంగ్లంలో ప్రచురించనున్నారు. దాని రచయిత ఎవరు? *– నానక్ సింగ్*
- స్వచ్ఛ్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2019లో మొదటి స్థానం దక్కించుకున్న నగరం? *– రాయ్‌గఢ్, ఛత్తీస్‌గఢ్*
- 2018 మార్చి చివరినాటికి ఏ పథకానికి సంబంధించి నాన్ పెర్‌ఫామింగ్ ఎస్సెట్స్ అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కలిపి రూ. 7277 కోట్లకు చేరాయి? *– ప్రధాన మంత్రి ముద్ర యోజన(పీఎంఎంవై)*
- క్రైయింగ్ కీల్‌బ్యాక్ (హెబియస్ ల్యాక్రిమ) అనే విషం లేని సర్పాన్ని ఇటీవల ఏ రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతంలో కనుగొన్నారు? *– అరుణాచల్‌ప్రదేశ్*
- న్యానో పార్టికల్స్‌కు సంబంధించిఆంపిసిలిన్ వంటి యాంటిబయాటిక్స్ స్థానంలో కింది వాటిలో దేనిని బ్యాక్టీరియా వ్యాధుల నివారణ, చికిత్సకు ఉపయోగించవచ్చు? *– సెలీనియం*
- ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉత్తమ అభ్యాస అనుభవాలను అందించడానికి ఇన్ఫోసిస్ ప్రారంభించిన అనువర్తనం(యాప్) పేరు ఏమిటి? *– ఇన్ఫీటీక్యూ*
- ఏ దేశ శాస్త్రవేత్తలు జీపీఎస్ లేకుండా నావిగేషనల్ సామర్థ్యాలను కలిగి ఉన్న చీమలా నడిచే తొలి రోబోను అభివృద్ధి చేశారు? *– ఫ్రాన్స్*
- తమిళనాడులోని చెన్నైలో ఆవిష్కరించిన డ్రైనేజ్ క్లీనింగ్ రోబో పేరు? *– బండికూట్*
- భూమికి 36వేల కి.మీ. ఎత్తులో చరించే తొలి స్పేస్ బేస్డ్ సోలార్ పవర్ స్టేషన్‌ను నిర్మించడానికి ప్రణాళికలు రచిస్తున్న దేశం? *– చైనా*
- న్యాయవాదుల నుంచి అందరూ నాణ్యమైన న్యాయసలహాలను పొందేందుకు వీలుగా న్యాయ శాఖ మంత్రి ప్రారంభించిన మొబైల్ యాప్? *– న్యాయబంధు*
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జాతీయ ఎన్నికల కమిషనర్‌గా ఎవరిని నియమించారు? *– సుశీల్ చంద్ర*
- ఆస్ట్రోనామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలుగా నియమితులైన తొలి మహిళ ఎవరు? *– జీసీ అనుపమ*
- అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన వారిలో ఏడో స్థానంలో ఉన్న భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్‌ను అధిగమించిన క్రికెటర్? *– డేల్ స్టెయిన్*
- సంప్రదాయ క్రీడ – మల్లాఖాంబ్‌కు అంకితమైన ఎవరికి శివ్ ఛత్రపతి జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది? *– ఉదయ్ దేశ్‌పాండే*
- అసోంలోని గువాహటీలో జరిగిన 83వ యోనిక్స్ సన్‌రైస్ సీనియర్ బ్యాడ్మింటన్ నేషనల్స్‌లో మహిళల సింగిల్స్ విజేత ఎవరు? *– సైనా నెహ్వాల్*
- ముంబై సెంట్రల్‌లో శివాజీ పార్కులో జరిగిన తొలి మల్లఖాంబ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ విజేత? *– భారత్*
- షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ ఆవిర్భావ దినోత్సవం ఎప్పుడు? *– ఫిబ్రవరి 19*
- 'ఎ స్టార్ ఈజ్ బోర్న్' అనే చిత్రానికి పీపుల్ ఫర్ ది ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్(పీఈటీఏ) – 'ఆస్కార్ అవార్డు' ఎవరికి దక్కింది? *– బ్రాడ్లీ కూపర్*
- స్విట్జర్లాండ్ జెనీవాలో అంతర్జాతీయ మానవ హక్కుల బహుమతి – 'మార్టిన్ ఎన్నల్స్ అవార్డు 2019' విజేత ఎవరు? *– అబ్దుల్ అజీజ్ ముహామత్*
- భారత వైమానిక దళం నియమించిన తొలి మహిళా ఫ్లైట్ ఇంజనీర్? *– హీనా జైస్వాల్*
- కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన 5వ ఐలాండ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సమావేశం ఏ రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతంలో జరిగింది? *– న్యూఢిల్లీ*

మిగతా రేపటి 'విద్య'లో... →